సామూహిక సత్యనారాయణ వ్రతం



కాచిగూడ: గోల్నాక డివిజన్ హరాస్‌పెంటలోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని హరాస్‌పెంట హిందూ శ్మశాన వాటిక ట్రస్ట్ బోర్డు అధ్యక్షుడు, ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు రాజేందర్ పటేల్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి భార్య జి.కావ్యాకిషన్ రెడ్డి తదితరులతో పాటు భక్తులు పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్ విగ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సి.నందకిశోర్ యాదవ్, సాయి గిరిధర్, డాక్టర్ కొండ శ్రీనివాస్, బి.కృష్ణాగౌడ్, పగిడి విజయ్‌కుమార్, రతన్ విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్.కృష్ణయ్యకు పూలే ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం



కాచిగూడ: సమాజానికి, బీసీలకు చేసిన సేవలను గాను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యకు తెలంగాణ మేధావుల ఫోరం మహాత్మా జ్యోతిరావు పూలే ఎక్సలెన్సీ అవార్డును శనివారం ప్రదానం చేసింది. అవార్డుతో పాటు రూ. లక్ష చెక్కును ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ మహ్మద్ అక్తర్ ఆలీ అందజేశారు. ఈ సందర్భంగా ఆర్.కృష్ణయ్యను బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం ఆధ్వర్యంలో ప్రతినిధులు విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో కలిసి అభినందనలు తెలిపారు.


స్వాతంత్య్ర ఉద్యమంలో తెలుగువారే త్యాగాలు చేశారు



డాక్టర్ మోహన్‌దాస్‌కు అవార్డును ప్రదానం చేస్తున్న మండలి బుద్ధప్రసాద్ తదితరులు

చిక్కడపల్లి: స్వాతంత్య్ర ఉద్యమంలో తెలుగువారే త్యాగాలు చేశారని ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యుడు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ ఇండియా ఆధ్వర్యంలో త్యాగరాయగానసభలో శనివారం రాత్రి నిర్వహించిన 12 దేశాల నుంచి వివిధ రంగాల్లో ఎంపిక చేసిన ప్రతిభావంతులకు వంశీ అంతర్జాతీయ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్యను ప్రస్తుతం స్మరించుకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రముఖ వైద్యుడు కాకర్ల సుబ్బారావు పేరిట ఏర్పాటైన అవార్డును న్యూరాలజిస్ట్ డాక్టర్ మోహన్‌దాస్‌కు, పింగళి వెంకయ్య అవార్డును పివీ మనోహరరావుకు, నటుడు చంద్రమోహన్ అవార్డును నటి కవితతో పాటు ఇతర దేశాల్లోని తెలుగు ప్రముఖులకు అవార్డులను ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలుగు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య నిత్యానందరావు, ప్రముఖులు రేలంగి నరసింహారావు, బొల్లినేని కృష్ణయ్య, వంశీ రామరాజు, రాధిక మంకినపూడి, టి.సుధా, ఎస్.శైలజ, అనఘా, రామరాజు పాల్గొన్నారు.

నూతన వధూవరులకు సీఎం ఆశీర్వాదం



వధూవరులను ఆశీర్వదిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

అంబర్‌పేట: బాగ్‌అంబర్‌పేట డివిజన్ కార్పొరేటర్ బీ.పద్మ, వెంకట్‌రెడ్డి తనయుడి వివాహం శంషాబాద్‌లోని జీఎంఆర్ ఎరీనా ఫంక్షన్ హాల్లో శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి హాజరై వధూవరులు నరేన్, మౌనిక దంపతులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.



కాచిగూడలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్



నింబోలిఅడ్డలో అన్నదానంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి భార్య కావ్య



పటేల్‌నగర్ చౌరస్తాలో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ ..



గోల్నాకలో కార్పొరేటర్ దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్ ..

వైభవంగా హనుమాన్ జయంతి

- ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు, హోమాలు
- కనుల పండువగా శోభాయాత్ర
- అన్నదానాలు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

జై శ్రీరామ్..జైజై శ్రీరామ్..జై బోలో వీర హనుమాన్‌కీ జై అంటూ శనివారం హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయాలు, పరిసరాలు మార్మోగాయి. ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే పవనపుత్రుడికి ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఆలయాల వద్ద భక్తులకు అన్నప్రసాద వితరణ, తీర్థ ప్రసాదాల పంపిణీ చేశారు. అలాగే యువకులు కాషాయ జెండాలతో వాహనాలపై భారీ ర్యాలీలు తీశారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నేతలు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

–అంబర్‌పేట్, ముషీరాబాద్ జోన్ల బృందం



గాంధీనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో ఎమ్మెల్యే ముఠా గోపాల్, ముఠా జైసింహ



ఆర్టీసీ క్రాస్‌రోడ్డుకు చేరిన హనుమాన్ శోభాయాత్ర



సాయిబాబా మందిరంలో హనుమంతుడికి హారతి..



కవాడిగూడ అడ్వకేట్స్‌కాలనీ బాలా త్రిపుర సుందరి దేవి ఆలయంలో ..



వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో కార్పొరేటర్ ఎ.పావనీవినయ్‌కుమార్ తదితరులు



స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మాజీ ఎంపీ ఎం.అంజన్‌కుమార్‌యాదవ్ తదితరులు



న్యూరామాలయంలో భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం



శోభాయాత్ర బందోబస్తులో డీసీపీ శిల్పావల్లి, ఏసీపీ రమేశ్‌కుమార్, సీఐలు, పీస్ కమిటీ సభ్యులు



జీప్‌లో శ్రీరాముడు, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి వేషధారణలో బాలలు



చిక్కడపల్లిలో ర్యాలీలో వెళ్తున్న బీజేపీ సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు భరత్‌గౌడ్



భోలక్‌పూర్‌లో మజ్జిగ పంపిణీ చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు బింగి నవీన్, కృష్ణమూర్తి తదితరులు



భోలక్‌పూర్‌లో ర్యాలీలో చిన్నారుల వేషధారణ



రాంనగర్ చౌరస్తాలో అన్నదానంలో ఎమ్మెల్యే తనయుడు ముఠా జైసింహ



అడిక్‌మెట్‌లో శోభాయాత్రలో ఎమ్మెల్యే ముఠా గోపాల్



కవాడీగూడలో శోభాయాత్రలో భక్తులు



బజరంగ్ సేనా అధ్యక్షుడు ఎన్.ఆర్.లక్ష్మణ్‌రావు నేతృత్వంలో ర్యాలీలో కార్యకర్తలు



చెప్పల్‌బజార్ హనుమాన్ ఆలయంలో పూజల్లో కార్పొరేటర్ కన్నె ఉమారమేశ్ యాదవ్.

‘లాయర్ల చట్ట సవరణ బిల్లు ఆమోదయోగ్యం కాదు’

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: న్యాయవాదుల చట్ట సవరణ బిల్లు ఆమోదయోగ్యం కాదని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలూ) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొల్లి సత్యనారాయణ, కె.పార్థశారధి అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన (సవరణ చట్టం) 2025 బిల్లులోని పలు అంశాలను వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. విదేశీ లాయర్లను అనుమతించవద్దని, ఈ బిల్లులో న్యాయవాదుల రక్షణ, సంక్షేమం లేకపోగా వృత్తిని ప్రమాదంలోకి పడేసేలా ఉన్నాయన్నారు. ఇష్టానుసారంగా చట్టాన్ని సవరించాలని చూస్తే దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. మార్పులు చేర్పులు చేయాలనుకుంటే న్యాయవాదుల నిపుణులతో సంప్రదింపులు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐలూ రాష్ట్ర నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాధవరెడ్డి, మామిడి వెంకటరెడ్డి, శ్రీనివాసరావు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సత్యనారాయణ, పార్థసారధి

రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిది




ముషీరాబాద్ కాంగ్రెస్ ఇన్‌చార్జి అల్లావుద్దీన్‌ను సన్మానిస్తున్న నాయకులు

ముషీరాబాద్: భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముషీరాబాద్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. పార్టీ కార్యాలయంలో ‘జై బాపు, జై భీమ్, జై సంవిధాన్’ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ తమ స్వార్థ రాజకీయాల కోసం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేందుకు యత్నిస్తుందని ఆరోపించారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు కాపాడుకునేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం డివిజన్ ఇన్‌చార్జిగా హాజరైన అల్లావుద్దీన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి డి.వెంకటేశ్, నగర కార్యదర్శి తమగొండ రాజ్‌దేవ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు చారి, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు డాక్టర్ మినాజ్, బీ–బ్లాక్ కమిటీ ఉపాధ్యక్షుడు రామకృష్ణముదిరాజ్, నాయకులు లింగంగుప్తా, గౌస్, రమేశ్‌గౌడ్, జయకుమార్, మురళీమోజేస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

‘మన దేశంలోనే కుల వ్యవస్థ’

సుందరయ్యవిజ్ఞాన కేంద్రం: శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతో అభివృద్ధి సాధించినప్పటికీ మనిషిని మనిషిగా చూడలేని కుల వ్యవస్థ మన దేశంలోనే ఉందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.వీరయ్య అన్నారు. సుందరయ్య విజ్ఞానకేంద్రంలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొందరు కులం, మతం, ప్రాంతం, లింగ భేదం లాంటి సామాజిక రుగ్మతలు సృష్టించి ప్రజలు, కార్మిక వర్గాన్ని ఐక్యం కాకుండా అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. కమ్యూనిస్టు పార్టీలో కూడా కులం పేరిట బూర్జువా పార్టీలు గందర గోళాన్ని సృష్టిస్తున్నాయి ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మిక వర్గ రాజ్యాన్ని స్థాపించే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్షుడు చుక్క రాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాలడగు భాస్కర్, రాష్ట్ర నాయకులు జె.వెంకటేశ్, భూపాల్, కాసు మాధవి, వెంకట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఎస్.వీరయ్య

నేడు మున్నూరు కాపు గర్జన సన్నాహక సమావేశం

కాచిగూడ: నెక్లెస్‌రోడ్డు జలవిహార్‌లో ఈనెల 13న (నేడు) ఉదయం 11 గంటలకు మున్నూరుకాపు గర్జన సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి మంగళారపు లక్ష్మణ్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామ, మండల, జిల్లా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కార్పొరేటర్లు, మున్నూరుకాపు సంఘాల నేతలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నేడు ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా



మాట్లాడుతున్న ఉగ్గే శ్రీనివాస్ పటేల్

కాచిగూడ: మున్నూరు కాపులకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మున్నూరు కాపు ఆత్మగౌరవ మహాధర్నా సేనా రాష్ట్ర కన్వీనర్ ఉగ్గే శ్రీనివాస్ పటేల్ పేర్కొన్నారు. కాచిగూడలో శనివారం ఆయన మాట్లాడుతూ.. హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న (నేడు) ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నామన్నారు. మున్నూరుకాపులకు ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5 వేల కోట్ల నిధులు కేటాయించాలని, మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పించాలన్నారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం కోకాపేటలో మున్నూరు కాపులకు కేటాయించిన 5 ఎకరాలు, రూ. 5 కోట్లు నిధులు భవన నిర్మాణానికి సరిపోవని, మరో రూ.20 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాచిగూడలోని కాపు విద్యార్థి వసతి గృహాన్ని ఎండోమెంట్ పరిధి నుంచి తొలగించి తమకే అప్పగించాలన్నారు. జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్లు ఇవ్వాలని, 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు.

విద్యతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం

సుందరయ్య విజ్ఞాన కేంద్రం: విద్యార్థులకు చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్ ఉండాలని ప్రముఖ విద్యావేత్త డాక్టర్ లలితా ఆనంద్ అన్నారు. అంబేడ్కర్ కళాశాలలో లా విద్యార్థులకు సెల్ఫ్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్‌ను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆమె హాజరై మాట్లాడుతూ.. చాలామంది ర్యాంకులతో కుస్తీ పడి సమాజంలో ఏం జరుగుతుందో తెలుసుకోలేకపోతున్నారన్నారు. ఇతరులతో అన్ని విషయాలు షేర్ చేసుకున్నప్పుడే అన్నింటిపై అవగాహన వస్తుందని చెప్పారు. ఇంగ్లిష్‌తోపాటు మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే వివిధ రకాల పద్ధతులతో సెల్ఫ్ డెవలప్‌మెంట్ ఎలా నేర్చుకోవాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాడెంట్ సరోజ వివేక్, డైరెక్టర్ విష్ణుప్రియ, లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ లలితా ఆనంద్

హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలి

ముషీరాబాద్: హిందూ ధర్మ పరిరక్షణకు యువత కృషి చేయాలని హిందూవాహినీ భోలక్‌పూర్ శాఖ అధ్యక్షుడు బబ్లూ విశ్వేశ్వర్ అన్నారు. ముషీరాబాద్ శివాలయం చౌరస్తా వద్ద హిందూ వాహినీ ఆధ్వర్యంలో శనివారం కాషాయ జెండావిష్కరణ నిర్వహించగా ఆయన హాజరై ఎగరేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. హిందూవులంతా ఐక్యంగా ఉండి మన సంస్కృతి, సంప్రదాయాలు, తెలుగు పండుగల ఔనత్యాన్ని కాపాడేలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోని మన పిల్లలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసాను పఠించారు. కార్యక్రమంలో నాయకులు మురళి, సాయి, రవి, వంశీ, శివముదిరాజ్, శ్రీనివాస్‌రావు, సదా పాల్గొన్నారు.



కాషాయపు జెండాను ఆవిష్కరిస్తున్న బబ్లూ విశ్వేశ్వర్ తదితరులు

భక్తి శ్రద్ధలతో సత్యనారాయణ స్వామి వ్రతం



సాయిబాబా మందిరంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహిస్తున్న భక్తులు

నల్లకుంట: పౌర్ణమిని పురస్కరించుకుని బాగ్ అంబర్‌పేటలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో శనివారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాన్ని నిర్వహించారు. అంతకు ముందు సాయిబాబాకు అభిషేకం చేసి హారతులు ఇచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే అన్నదానం చేశారు.

శంకరమఠంలో హోమం..

నల్లకుంట శంకరమఠంలో ఉదయం శక్తి గణపతికి పూజలు చేసి చంద్రమౌళీశ్వర స్వామి, శారదామాతాకు ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. అనంతరం మఠం ప్రాంగణంలో గల యాగశాలలో పండితులు శ్రీనివాస శర్మ మంత్రోచ్చారణల నడుమ చండీ హోమం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు.

రేపు రక్తదాన శిబిరం

చిక్కడపల్లి: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి సందర్భంగా గాంధీనగర్‌లోని విష్ణు ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 14న ఉదయం 9 గంటలకు రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు అకాడమీ డైరెక్టర్ విష్ణువర్ధన్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. అకాడమీ సిబ్బంది, సివిల్స్ పోటీ పరీక్షల విద్యార్థులు పాల్గొంటారని పేర్కొన్నారు.